# ఎకానమీ

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)

★ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1935, ఏప్రిల్ 1

★ RBIని ఏ చట్టం ప్రకారం స్థాపించారు?

జ: బ్యాంకింగ్ చట్టం (1934)

★ భారత రిజర్వ్ బ్యాంకును ఏ సంవత్సరంలో జాతీయం చేశారు?

జ: 1949, జనవరి 1

★ RBI ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ: ముంబయి

★ రిజర్వ్ బ్యాంక్ మొదటి గవర్నర్ ఎవరు?

జ: ఆస్ బోర్న్ స్మిత్

★ RBI కి తొలి భారతీయ గవర్నర్ ఎవరు?

జ: సి.డి. దేశ్ముఖ్

★ RBI గవర్నర్‌ను ఎవరు నియమిస్తారు?

జ: కేంద్ర ఆర్థికమంత్రి

★ బ్యాంకుల క్రమబద్ధీకరణ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

జ: 1949

★ RBI ప్రస్తుత గవర్నర్ ఎవరు?

జ: ఉర్జిత్ పటేల్

★ దేశంలో కరెన్సీ నోట్లను జారీ చేసే బ్యాంక్ ఏది?

జ: RBI

★ ప్రభుత్వానికి బ్యాంకర్‌గా భారత్‌లో వ్యవహరించే బ్యాంక్ ఏది?

జ: రిజర్వ్ బ్యాంకు

★ భారతదేశంలో అంతిమ రుణదాతగా వ్యవహరించే బ్యాంక్ ఏది?

జ: RBI

★ దేశంలో బ్యాంకులకు బ్యాంకర్‌గా ఏ బ్యాంకు వ్యవహరిస్తుంది?

జ: RBI

★ దేశంలో పరపతి విధాన ప్రకటన చేసే బ్యాంకు ఏది?

జ: రిజర్వ్ బ్యాంకు

★ దేశంలో విదేశీ మారక నిల్వలను సంరక్షించే బాధ్యత ఎవరిది?

జ: రిజర్వ్ బ్యాంకు



R-12-12-17

www.eenadupratibha.net
www.eenadupratibha.net

★ RBI గవర్నర్ పదవీకాలం ఎంత?

జ: 4 సంవత్సరాలు

★ రూపాయి నోటుపై ఎవరి సంతకం ఉంటుంది?

జ: కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి

★ RBI పరపతి నియంత్రణ చర్యలు ఏమిటి?

జ: బ్యాంకు రేటు, రెపో రేటు, రివర్స్ రెపో, నగదు నిల్వల నిష్పత్తి, చట్టబద్ధ నిల్వల నిష్పత్తి

★ భారత్‌లో రూ.వెయ్యి, 5 వేలు, 10 వేల నోట్లను ఎప్పుడు చలామణి నుంచి తొలగించారు?

జ: 1978, జనవరి 11

★ నిరర్థక ఆస్తులులేని బ్యాంక్‌గా నమోదైన తొలి ప్రభుత్వ బ్యాంక్ ఏది?

జ: ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్

★ రిజర్వ్ బ్యాంకు పరపతి నియంత్రణ చర్యలు ఎన్ని రకాలు? అవి ఏవి?

జ: ఇవి 2 రకాలు: 1) పరిమాణాత్మక 2) గుణాత్మక పరపతి నియంత్రణ చర్యలు

★ RBI పరపతి నియంత్రణలో పరిమాణాత్మక నియంత్రణ చర్యలు ఏవి?

జ: బ్యాంక్ రేటు, CRR, SLR, రెపో, రివర్స్ రెపో రేటు

★ వాణిజ్య బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు విధించే వడ్డీ రేటు ఏది?

జ: బ్యాంకు రేటు

★ నగదు నిల్వల నిష్పత్తి (Cash Reserve Ratio – CRR) అంటే ఏమిటి?

జ: వాణిజ్య బ్యాంకులు తమ డిపాజిట్లలో కొంత శాతం RBI దగ్గర ఉంచుతాయి. ఆ నిష్పత్తినే CRR అంటారు.

★ చట్టబద్ధ నిల్వల నిష్పత్తి (Statutory Liquidity Ratio – SLR) అంటే ఏమిటి?

జ: వాణిజ్య బ్యాంకులు RBI నిర్ణయం మేరకు, తమ డిపాజిట్లలో బంగారం, బాండ్లు, బిల్లుల రూపంలో ఉంచుకునే నిల్వ

★ భారత్‌లోని ప్రధాన విదేశీ బ్యాంకులు ఏవి?

జ: సిటీ బ్యాంక్, HSBC, డ్యూస్ బ్యాంక్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్, ABN ఆమ్రో బ్యాంక్, DBS బ్యాంక్ లిమిటెడ్, మిజుహో బ్యాంక్

★ స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్‌ను నిర్వహించే దేశం?

జ: బ్రిటన్

★ హాంకాంగ్ దేశం భారత్‌లో ఏ బ్యాంక్‌ను నిర్వహిస్తుంది?

జ: HSBC

★ సిటీ బ్యాంక్ ఏ దేశానికి చెందింది?

జ: USA

★ ABN – ఆమ్రో బ్యాంక్ ఏ దేశానికి చెందింది?

జ: నెదర్లాండ్స్

★ డ్యూస్ బ్యాంక్‌ను నిర్వహిస్తున్న దేశం ఏది?

జ: జర్మనీ

★ సింగపూర్ భారతదేశంలో నిర్వహించే బ్యాంక్ ఏది?

జ: DBS బ్యాంక్ లిమిటెడ్

★ మిజుహో కార్పొరేట్ బ్యాంక్ లిమిటెడ్ ఏ దేశానికి చెందింది?

జ: జపాన్

★ ప్రభుత్వ బలహీన బ్యాంకుల పునర్వ్యవస్థీకరణకు నియమించిన కమిటీ ఏది?

జ: ఎం.ఎస్. వర్మ కమిటీ

★ ఎం.ఎస్. వర్మ కమిటీని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1999

★ నిర్దిష్ట కాలపరిమితి రుణ చెల్లింపు సమర్థతను తెలిపేది ఏది?

జ: క్రెడిట్ రేటింగ్

★ క్రిసిల్ (CRICIL) ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?

జ: 1988

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net